క్లుప్తంగా

పాఠశాలల పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి కేజీబీవీ, మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలను శనివారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణతో పాటు పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. దీంతోపాటు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ వైద్య పరీక్షలు చేయించాలన్నారు. సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి పాల్గొన్నారు.

విద్యార్థుల పోరాటాల గొంతుక పీడీఎస్‌యూ



బోధన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన పోరాటాల గొంతుకగా పీడీఎస్‌యూ నిలిచిందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు, సీనియర్ న్యాయవాది సంగం అన్నారు. పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో శనివారం పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవ సభను నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. విద్యార్థి ఉద్యమాల్లో ఎంతో మంది నాయకులు ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడారని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అంతకుముందు వేడుకల లోగోను ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ అమరవీరులకు నివాళులర్పించారు. నాయకులు శ్రీనివాస్, గౌతం కుమార్, కార్తీక్, సాయినాథ్, సుధాకర్, అరుణ్, పోశెట్టి, భీంరావ్ ఉన్నారు.

పరీక్ష ఫలితాల లోపాలపై చర్యలు చేపట్టాలి



బోధన్: తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో చోటుచేసుకుంటున్న లోపాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఏఐపీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ఆయన పీజీ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ఇటీవల రెగ్యులర్ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో పలువురికి ఒకొక్క సెమిస్టర్‌లో మూడు నాలుగు పేపర్లల్లో ఫెయిల్ అయినట్టు వచ్చాయని తెలిపారు. రీవాల్యూయేషన్ ఫలితాల్లో అదే ఫెయిల్ అయిన పేపర్లల్లో 70నుంచి 80శాతం మార్కులతో ఉత్తీర్ణత ఫలితాలు వచ్చాయని వివరించారు. ఇప్పటికైనా టీయూ అధికారులు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నీటి సహాయకులకు శిక్షణ



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ రైతు వేదికలో శనివారం వేల్పూర్, కమ్మర్‌పల్లి మండలాల మంచినీటి సహాయకులకు నాలుగురోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మంచినీటి సరఫరా, పంపుల పనితీరుపై నైపుణ్యం, అవగాహన పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ట్రైనీ అధికారి ధనుంజయ్, డిప్యూటీ ఈఈ అమీర్‌ఖాన్, ఏఈ అమీర్‌ఖాన్, సహాయకులు పాల్గొన్నారు.

అమరులకు ఘన నివాళి



పెర్కిట్(ఆర్మూర్): చేపూర్ క్షత్రియ పాఠశాలలో శనివారం వీర్ గాథా 4.0 అమర జవాన్ల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్మీ సుబేదార్ అనుజ్ రాణా, హవాల్దార్ తంటారే మహీంద్రలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. గంగాధర్, దేవేందర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు సరే.. స్థలం ఏదీ?

- బుస్సాపూర్‌లో హెల్త్ సబ్‌సెంటర్ భవనం కోసం రూ.20 లక్షల నిధులు కేటాయింపు
- స్థలం లేక ప్రారంభం కాని పనులు

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్‌లో హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణం కోసం స్థలం లేకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదు. సబ్‌సెంటర్ భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ.20 లక్షల నిధులను మంజూరు చేసింది. అంతే కాకుండ గతేడాది అక్టోబర్‌లో పనులకు శంకుస్థాపన కూడ చేశారు. కానీ భవనం కోసం స్థలం ఇప్పటికీ కేటాయించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. శంకు స్థాపన సమయంలో జాతీయ రహదారి 44 అప్రోచ్ రోడ్డు పక్కన చేపట్టాలని గ్రామస్తులు అక్కడే పనులకు శంకు స్థాపన చేశారు. కానా అక్కడ నిర్మాణం చేపట్టవద్దని అభ్యంతరాలు రావడంతో పనుల ప్రారంభించలేదు.

రెండు వర్గాలుగా గ్రామస్తులు..

బుస్సాపూర్ గ్రామం గతంలో ఒక భూ వివాదం



బుస్సాపూర్‌లో శంకుస్థాపన చేసిన శిలాఫలకం

వలన గురడిరెడ్డి, ఇతర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కులాల వారు రెండు వర్గాలుగా విడిపోయారు. అప్పటి నుంచి గ్రామంలో రెండు వర్గాల మధ్య సమస్య రగులుతునే ఉంది. ప్రస్తుతం కూడ ముందు నిర్ణయించిన స్థలం వద్ద రెండు వర్గాల మధ్య ఉన్న చిచ్చు కారణంగానే భవన నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని సమాచారం. గ్రామంలో రెండు వర్గాల్లో ఒక వర్గం శుభ, అశుభ కార్యాక్రమాలకు కూడ మరో వర్గంవారు పోకుండ నిబంధనాలు పెట్టుకున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలోని రెండు వర్గాల వారిని సముదాయించి సమస్యను పరిష్కరించి, సబ్ సెంటర్ నిర్మాణ నిధులు వెనక్కి వెళ్లిపోకముందే పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామ పెద్దలతో చర్చించాం..

బుస్సాపూర్‌లో హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణం కోసం స్థలం చూపకపోవడంతో పనులు ప్రారంభం కావడం లేదు. ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసింది. సమస్య పరిష్కారం కోసం గ్రామంలో పెద్దలతో చర్చించాం. వెంటనే స్థలం చూపాలని కోరాం. రెండు రోజుల్లో స్థలం నిర్ణయించి ఇస్తామన్నారు.

– రాకేశ్, వైద్యాధికారి, పోచంపాడ్ పీహెచ్‌సీ

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



బోధన్‌లో సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆర్మూర్ పట్టణంలో..

బోధన్/ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలోని హిందూ ఆలయాలపై, దేవత విగ్రహాలపై దాడికి పాల్పడిన నిందితును కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం బోధన్‌లోని సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందజేశారు. అలాగే ఆర్మూర్‌లో ఆర్డీవో రాజాగౌడ్‌కు సైతం వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా హిందూ ఆలయాలపై చోటు చేసుకుంటున్న దాడులను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రవీణ్ కుమార్, సురేష్ ఇనాని, కోటేశ్వర్‌రావు, ఉదయ్, కృష్ణ, శివచరణ్, శ్రావణ్, శివకృష్ణ, దయానంద్, నిఖిల్, అజయ్, ప్రేమ్, ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.

తాగు నీటి వృథాను అరికట్టరూ



ఆర్మూర్‌టౌన్: ప్రజలకు తాగునీరు అందించేందుకు అధికారులు ప్రతి ఇంటికి పైప్‌లైన్ వేశారు. కానీ పైప్‌లైన్‌కు నల్లాలను బిగించకపోవడంతో నీరు వృథాగా పోతుంది. దీంతో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 36 వార్డులు ఉన్నాయి. సుమారు 62 వేల మంది జనాభా ఉండగా, 14వేల ఇండ్లు ఉన్నాయి. వీరందరికీ ప్రతిరోజు బాల్కొండ ప్రాజెక్ట్ నుంచి ఆర్మూర్ మున్సిపల్‌కు 5.62ఎంఎల్‌డీ నీరు సరఫరా అవుతుంది. ప్రతి వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా అవుతుంది. కానీ పట్టణంలో పలు చోట్ల పైప్‌లైన్‌లకు కుళాయిలను ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు రోడ్డు పాలవుతుంది. ఇప్పటికైనా అధికారులు నల్లాలకు మూతలు బిగించి నీరు వృథా కాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పీఏసీఎస్ చైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ ప్రారంభించారు. ఉమ్మడి బాల్కొండ (బాల్కొండ, ముప్కాల్, మెండోరా) మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంపై శనివారం సాక్షి దిన పత్రికలో 'వరి ధాన్యం కొనుగోలు ఎన్నాడో' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు రెంజర్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వైస్ చైర్మన్ సంతోష్, డైరెక్టర్లు, సీఈవో గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.



రెంజర్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ గంగాధర్

నేడు జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ నిరసనలు

నిజామాబాద్‌అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వనందుకు నేడు (ఆదివారం) జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో కాంగ్రెస్ పాలనను ఎండగడుతూ ఈ నిరసనలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్సారెస్పీలోకి తగ్గిన ఇన్‌ఫ్లో



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ నుంచి వరద తగ్గుముఖం పట్టింది. దీంతో వరద గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదలను నిలిపివేశారు. జలాశయంలోకి 14,454 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా 5,800 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 2,200, లక్ష్మికాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ఆవిరి రూపంలో 573 క్యూసెక్కుల నీరుపోతోంది. వరద కాలువ ద్వారా 5 వేల క్యూసెక్కులు, సరస్వతి కాలువ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సంక్షిప్తం

నియామకం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌కు చెందిన మందుల బాలు ముదిరాజ్ యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడుగా నియమితులయ్యారు. నిజామాబాద్‌లో శనివారం మాల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ సమక్షంలో నియామకపత్రం అందుకున్నారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎంపీ ఈటల రాజేందర్‌ను సత్కారించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సీపీఎం కార్యాలయంలో ఆర్మూర్ ఏరియా నూతన కార్యవర్గంను వెల్లడించారు. సీపీఎం ఆర్మూర్ ఏరియా కార్యదర్శిగా పల్లపు వెంకటేష్, సభ్యులుగా కోతాడి ఎల్లయ్య, భూమన్న, సుజాత, కొండ గంగాధర్, సాయిబోర్ర, నాగరాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కార్మికులను, రైతులను, ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించేందుకు కృషిచేస్తామని అన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల వితరణ



బాల్కొండ: మండలంలోని బస్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రామ్మోహన్, సభ్యులు శేఖర్, నల్లనగేష్, అమర్, సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల అందజేత



వేల్పూర్: మండలంలోని కుకునూర్ హైస్కూలులో శనివారం విద్యార్థులకు గుర్తింపు కార్డులను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అందజేశారు. మిర్యాల కోమల్ గుర్తింపు కార్డుల కోసం రూ. 5వేలు వితరణ చేయగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఐడీ కార్డులను తయారు చేయించి అందజేశారు. హరిచరణ్, వనిత, పడాల రాజశేఖర్‌గౌడ్, శ్రీరాం లింబాద్రి, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్యూటర్ గది ప్రారంభం



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని శనివారం మండల విద్యాధికారి రేణుక ప్రారంభించారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డ రామన్నపేట్‌కు చెందిన జెట్టి మల్లేష్ రూ. 50వేలతో కంప్యూటర్ గదికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయించారు. హెచ్‌ఎంలు రాజన్న, శివాజి, నరేందర్, ఏఏపీసీ చైర్మన్ సునిత, గుమ్ముల గంగాధర్, హరి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా సేవలపై అవగాహన




వేల్పూర్: మండలంలోని లక్కోర గ్రామపంచాయతీలో శనివారం గ్రామస్తులకు పల్లె దవాఖానా వైద్య సేవలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల ఎంఎల్‌హెచ్‌పీ శ్రావణి మాట్లాడుతూ.. గ్రామంలో జ్వరాలు, అంటువ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినపుడు పల్లె దవాఖానాలో సంప్రదించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు రావన్నారు. అనంతరం ప్రజలకు రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు అందజేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవతో లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో పురుగులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చినట్లు సమాచారం. శనివారం పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించగా.. పురుగులు ఉండటంతో నిర్వాహకురాలిని నిలదీశారు. నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్మూర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి ఘటనలు చాలాసార్లు పునరావృతం అయ్యాయని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందడం లేదని, విద్యార్థులు ఇంటి నుంచి లంచ్‌బాక్సులు తీసుకువెళుతున్నారని అన్నారు. ఇప్పటికైన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు తహసీల్దార్‌ను కోరారు.

రైతు భరోసా వెంటనే అందించాలి



ఆర్మూర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నందిపేటలో..



బాల్కొండలో..

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సీజన్‌కి 'రైతు భరోసా ఇవ్వలేం' అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించడం సరికాదన్నారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్, మంత్రుల దిష్టిబొమ్మలను బీఆర్‌ఎస్ శ్రేణులు దహనం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులను మోసం చేస్తే ఊరుకునేదిలేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



వేల్పూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..

విలీన సభను జయప్రదం చేయండి





బోధన్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు.. ఆర్మూర్‌లో మాట్లాడుతున్న నేతలు

ఆర్మూర్/బోధన్/బాల్కొండ: హైదరాబాద్‌లో ఈనెల 20న నిర్వహించనున్న 'టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ'ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ పట్టణాల్లో సంఘ నాయకులు సమావేశాలు నిర్వహించి, మాట్లాడారు. కార్మికుల పోరాటాలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా దేశంలోని 14 రాష్ట్రాలలో కార్మిక పక్షాన పోరాటాలు చేస్తున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూను విలీనం చేస్తున్నామన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అందరూ వచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు ముత్తన్న, మల్లేష్, నజీర్, మనోజ్, శ్రీనివాస్, రమేష్, రాజేశ్వర్, సత్తెక్క, మక్కయ్య, జ్ఞానేశ్వర్, శంకర్, పోశెట్టి, సురేష్, గంగారాం, రాజు, సత్యనారాయణ, గంగాధర్, రాజేందర్, సాయిలు తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



పిప్రిలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



లక్ష్మీపూర్‌క్యాంపులో..

పెర్కిట్(ఆర్మూర్)/ రుద్రూర్: పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించాలని పశువైద్య సిబ్బంది సూచించారు. ఆర్మూర్ మండలం పిప్రిలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఉచిత టీకాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రుద్రూర్ మండలం లక్ష్మీపూర్ క్యాంపులో మండల పశు వైద్యాధికారి సంతోష్ రెడ్డి పశువులకు టీకాలు వేశారు. పశు వైద్యాధికారి లక్కం ప్రభాకర్, వెటర్నరి సిబ్బంది, గోపాల మిత్రలు రాము, రైతులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	జిగ్రా (తెలుగు)=11.30, 5.40 మానాన్న సూపర్‌హీరో(తెలుగు)- 2.50, మార్టిన్(తెలుగు)-9.00
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు) - 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	వేట్టయన్ (తెలుగు) - 11.50, 3.20, 6.50, 10.20
స్క్రీన్-4	విశ్వం (తెలుగు)- 10.00, 4.15, 10.30, జనక అయితే గనక (తెలుగు)- 1.15, 7.30.

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్లుకంపౌండ్(తెలుగు)-10.40, జనక అయితే గనక(తెలుగు)-1.30, లవ్‌రెడ్డి (తెలుగు)-4.30, జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)- 10.30 4.35 7.40 10.40, ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10:10
	ది వైల్డ్ రోబోట్ (తెలుగు) - 1.40, 7.45, 10.15, దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30, విశ్వం (తెలుగు) - 1.00 7.15, జనక అయితే గనక (తెలుగు)-4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00, లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 7.30, వేట్టయన్ (తెలుగు) - 4.00, ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్-4	రివైన్డ్(తెలుగు)-10.25, వీక్షణం(తెలుగు) - 1.20, జిగ్రా(హిందీ) -4.00, వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,980		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800